# రాజేశ్వరి - రంగారావు

## దివాకరుని వెంకటేశ్వర్లు

**"రాజేశ్వరీ, మీ వారు కాఫీ హోటల్‌లో, మినప్పప్పు, అదే ఇడ్లీ పిండి రుబ్బుతున్నారట" అని వచ్చి చెప్పింది లక్ష్మి.**

"మీకేమన్నా మతిపోయిందా ఏమిటి? ఏమిటామ్మా టలు ఆ వచ్చి చెప్పిన వాళ్ళకళ్ళు చెదిరాయేమో. మావారేంటి, హోటల్‌లో పిండిరుబ్బటమేమిటి. చెప్పేమాటలకు కాస్త అర్థం పర్థం ఉండాలమ్మా. మరీ అంత ఘోరంగానా. పిండి రుబ్బటమేమిటి. చాల్లేమ్మా, ఇంక ఆపు ఆ మాటలు", అంది రాజేశ్వరి.

"ఏమోనమ్మా, మా వారు మీవారు హోటల్‌లో పిండి రుబ్బుతూంటే చూశానని చెప్పారు. అందుకని చెప్తున్నాను. ఇందులో అబద్ధమేమీ లేదు. మా వారు మాత్రం అలా అబద్ధం ఎందుకు చెపుతారు?" అంది లక్ష్మి.

"ఏ హోటల్‌లో?" రాజేశ్వరి అడిగింది.

"అంబర్‌పేట కస్తూరి విలాస్‌లోనంట, ఇక్కడకు చాలా దూరం ఉంది. ఆ హోటల్‌లో ఏమైనా పని కుదిరిందా?"

"చాలమ్మా, చాలు. మావారు చదువుకున్నారు. హోటల్‌లో పనా ఏమన్నానా. హోటల్‌లో ఎందుకు చేరతారు. నిక్షేపంలాంటి ఉద్యోగం ఉండగా. మరీ చోద్యంగా ఉంది, నీ మాటలు" రాజేశ్వరి అంది.

రాజేశ్వరి మనసు మనసులో లేదు. ఎక్కడ అంబర్‌పేట ఎక్కడ మనం. అంత దూరం ఈయనగారు ఎందుకని వెళ్ళినట్లు. అక్కడేం వెంగళి ట్టాల్సి వచ్చింది. అయినా హోటల్ రుబ్బింగులో ఎందుకు కుదిరినట్లు, అదేమన్నా గుమాస్తాగిరా, జమానుగిరా. తోచకపోతే సరి! ఏం మగాళ్ళో ఏమో . ఛా! అసహ్యం వేస్తోంది. అసహ్యపు పనులు! నిజమే అయి ఉంటుందా? లక్ష్మి కుండబద్దలు కొట్టినట్లు చెపుతుంటే అబద్ధ మెందుకవుతుంది. నమ్మనలేని మాటే అయి ఉంటుంది. నిజమే అయి ఉంటుంది.

ఎక్కడనో ఆ కస్తూరి విలాస్? ఇక్కడకు ఏడెనిమిది కిలోమీటర్ల దూరం ఉంటుంది. తక్కువ దూరమేమీ కాదు. ఈ మగాయనకు అంత దూరం వెళ్ళాల్సిన పనేమొచ్చింది. సిగ్గులేక పోతే సరి. పిండి రుబ్బటం ఎందుకూ, అంత ఖర్మేమొచ్చిపడింది. శుభ్రంగా ప్యాంటూ, షర్టు తొడుక్కుని ఇదేంపని, తిని ఇంట్లో




కూర్చుంటే పోలా. హయ్యోరామా! ఎక్కడ అంబర్‌పేట. దగ్గరా దాపా. మరీ రెచ్చిపోతున్నారు . ఎందుకు వెళ్ళినట్లు?

కారణం ఏమిటో లక్ష్మి, లక్ష్మి మొగుడు రాంబాబు చెప్పలేదు. రాజేశ్వరి మనస్సు చచ్చినంతైంది. మొఖం మాడిపోయింది. నెత్తురు చుక్కలేదు ముఖాన. లక్ష్మిని ఏ వివరం అడగలేకపోయింది. పోనీ, రాంబాబుని అడిగితే. ఏం చెపుతాడో చెప్పడో. ఇంక ఒకటి రెండు మాటలని, నాకు ఎంత బాధ కొనితెస్తాడో. ఒకటికి నాలుగు మాటలు చెపితే, అక్కడ జరిగిందాన్ని ఊహించుకుని చెప్తే నా మనస్సు ఇంకా బాధపడదూ.


రాంబాబు తుండుగుడ్డని భుజాన వేసుకుని వచ్చాడు రాజేశ్వరి వాకిట్లోకి. అతన్ని ఏమని అడగాలో తోచలేదు. మనస్సు చివుక్కుమంది. ముఖం మాడిపోయినట్లు ఉంది. రాంబాబు చిరునవ్వు నవ్వుకున్నాడు. రాజేశ్వరికి కొండమీంచి పెద్ద బండరాయి పడినట్లు అయింది తల రెండు ముక్కలు అయింది అనుకుంది. నోట మాట రాలేదు. రాంబాబు ఏమి మాట్లాడుతాడో, ఏం ఆటంబాంబును పేల్చుతాడోనని భయపడుతోంది రాజేశ్వరి.

"రాంబాబు అన్నయ్యా...." అంది.

"ఏమోనమ్మా, నేను మధ్యాహ్నం ఆ హోటల్‌కు వెళ్ళి ప్యాన్‌కని దొడ్లోకి వెళ్ళాను లెట్రిన్స్ ఉండటంవల్ల. అక్కడ రోలుముందర బావగారు కూర్చున్నారు పీటమీద. అదెక్కడి రోలు! అదేం పాత్రం! ఇంతేసి, ఏనుగులంతేసి ఉన్నాయి. ఈయన మా బావగారు రంగారావు సన్నగా, పీలగా ఎముకలు లేనట్లుకనబడు తూ, ఎముక లు విరిగేలా కుమలదుతూ పిండిరుబ్బుతు న్నాడు. రంగారావు బావా అంటూ దగ్గరకెళ్ళాను. తలదించేసుకున్నాడు. గుండెమీద మినపపిండి మరకలు బావా, ఏం జరిగిందన్నాను. మాట్లాడలేదు. ఎవరో సర్వరు వచ్చాడు. వాడిని అడిగాను. కథ ఏమిటని. టిఫిన్ తిని డబ్బులివ్వకుండా పారిపోయేవాడిని ఓనరు గారు చూశారంటే చొక్కా— లాగూ ఊడదీయించేసి క్యాష్ వద్ద పెట్టించి, లుంగీ ఇచ్చి ఇలా పిండిరోలు వద్ద కూర్చోపెడతారుట ఈయనగారు ఎంత బిల్లు చేశాడో చెప్పలేదు."

ఓనరు వద్దకు వెళ్ళాడు రాంబాబు. పిండిరుబ్బమని రోలు దగ్గరకు పంపింది ఆయన కాదట. ఆ ఓనరు భోజనానికి ఇంటికి వెళ్ళాడు. మళ్ళీ సాయంకాలానికి గాని హోటల్‌కు రాడట. రంగారావు ఎంత టిఫిన్ తిన్నాడో, ఎంత బిల్లు కట్టాలో, ఏ సర్వరూ, ఏ క్లీనరూ చెప్పలేకపోయారు. వాళ్ళ రెండో షిఫ్టువాళ్ళు! డ్యూటీ లు మారినందున వచ్చారు వీరు, కథ ఏమిటో తెలియదు. క్యాషియర్ దగ్గర్నుంచి రంగారావు దగ్గరకు వచ్చాడు రాంబాబు. అసలు సంగతి అడిగాడు రాంబాబు. తాగుతున్న టీ కప్పు క్రింద ఉంచి, సిగ్గుతో తలవంచుకున్నాడు. ఇదంతా నా ఖర్మ అని తలబాదుకున్నాడు, నోరునొక్కుకున్నాడు. నాలుక రుచి చంపుకోలేక చేసిన వెధవ పని. పదివేళ్ళా రెండు సార్లు చూపించాడు. ఇరవై అని అర్థం అయింది రాంబాబుకు. అంత టిఫిన్ ఎలా తినగలిగాడో రాంబాబుకు అర్థంకాలేదు. అతనూ తలబాదుకున్నాడు, జేబుచూసుకున్నాడు. తన బిల్లు కాగా, ఇహ రెండ్రూపాయలు మాత్రం ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఓనరు అదే క్యాషియర్, ఆ సంగతి అప్పటి ఓనరు

> ఆలోచనా స్వాతంత్ర్యం, మానసిక, మత స్వాతంత్ర్యం అందరి జన్మహక్కు.
> భావస్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వాతంత్ర్యం ఎల్లరి జన్మహక్కు.
>
> ఐక్యరాజ్యసమితి విశ్వమానవస్వత్వాల ప్రకటన



మూడార్చిందేవని, మొత్తం కడితే సరేసరి, లేకపోతే ఇంతేసంగతులు. అంతకుమించి తనకేమీ సంబంధంలే దన్నాడు. అయిదున్నర అయింది. ఆ ఓనరు రాలేదు. మళ్ళీ రంగారావు వద్దకు వచ్చాడు. అతని దగ్గరెంతుంద ని అడిగాడు. రూపాయి పావలా ఉందన్నాడు. రాంబాబుకు వళ్లు మండిపోయింది.

"మరి నీ దగ్గర రూపాయిపావలా ఉంటే ఇరవై రూపాయల టిఫిన్ ఎలా తిన్నావు, బావా? చేతిలో ఉన్నడబ్బు ప్రకారం చూచుకుని కాఫీ హోటల్‌కు వెళ్లొద్దామరి. మరి ఏంచేస్తావు?" అడిగాడు రాంబాబు.

రంగారావు లొట్టలు వేస్తూ నిలబడ్డాడేకాని, రాంబాబుకు సమాధానం చెప్పలేదు.

"మాట్లాడవేం బావా?" రాంబాబు అడిగాడు.

"ఆ వెధవ సాంబారు నాకొంప ముంచింది. బాగుందిగదా అని తిన్నాను. బిల్లు తీసికొన్నాను. లైనుమారాను. కుర్చీలు మారాను."

"సాంబారేమిటి నీ కొంపముంచడమేమిటి. లైను

ప్రతిష్టమైన ప్రజాస్వామ్యానికి భావ, వాక్ స్వాతంత్ర్యాలు ఉండాలి. అల్ప సంఖ్యాక వర్గం అభిప్రాయాలను గౌరవించాలి. నిజమైన ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం అంటూ ఉండి తీరుతుంది. ప్రతి పక్షానికి ఒకవేళ సంఖ్యాబలం లేనంత మాత్రాన దానికి రాజకీయ విజ్ఞత లేనట్లు కాదు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపన్యాసాల, వ్యాసాల సంపుటి 1957

లు మారటమేమిటి, కుర్చీలు మారటమేమిటి?''

రంగారావు ఇంక వివరంగా చెప్పలేకపోయాడు. తలకి చుట్టుకున్న తుండుగుడ్డ ఎడంచేత్తో లాగి, ముఖం తుడుచుకున్నాడు. ఛాతీ తుడుచుకున్నాడు.

''ఇంకెంత సేపు రుబ్బాలట?'' ప్రక్కన ఉన్న సర్వర్‌ను అడిగాడు రాంబాబు. ''ఒకరు వచ్చేదాకా రుబ్బాలంట. తప్పదంట.'' అన్నాడు సర్వర్. రాంబాబుకి కోపం వచ్చింది గబగబా హోటల్‌లోకి వచ్చాడు. ఎరుగున్న వాళ్ళెవరన్నా టిఫిన్‌లు తింటున్నారేమో చూశాడు ఎవరూ లేరు. తన ప్రాంతంలో హోటల్ కాదుగదా. ఒకరు వీళ్ల భాషమాట్లాడే వాడంతకంటే కాదు.

మళ్ళీ రంగారావు వద్దకు వచ్చాడు రాంబాబు.

''అసలు టిఫిన్ ఎంత తిన్నావు బావా?'' రాంబాబు అడిగాడు.

''ఇడ్లీ, ఇడ్లీ సాంబారు, మినపట్టు, పూరీ.... అందుకే ఇంత బిల్లు అయ్యింది'' అని మళ్లీ రెండు చేతుల వేళ్ళూ రెండుసార్లూ చూపించాడు.'' ఒరు ప్లేటు ఇడ్లీ అంజిప్లేటు సాంబారు. బిల్లు ఎంతవుతున్నదో చూడకుండా, ఆలోచనలేకుండా తిన్నాను. బిల్లు చూచేప్పటికి కళ్ళు గిర్రున తిరిగాయి. కళ్ళ వెంటనీళ్లు వచ్చాయి. నా గ్రహచారం మారలేదు...ఖర్మ! ఖర్మ!!''

''నేను ఇంటికి వెళ్లి, విషయం అక్కయ్యతో చెప్పి డబ్బు సర్దుబాటుచేసికొని వస్తా. నీవున్నంతవరకు నీవు ఆ వెధవ రోలును వదిలెయ్. కదుపునెప్పని బుకాయించు'' రాంబాబు సలహా ఇచ్చాడు రంగారావుకి.

''ఇక్కడ సర్వర్‌లు, క్లీనర్లు పరమ కేడీల మూక. ఒక్క నిమిషమన్నా తల ఎత్తనీయటంలేదు టీలు మాత్రం ఇచ్చారు. నా ఎముకలు ముక్కలవుతున్నాయి''

రంగారావుకు ఏడుపు వచ్చింది. కళ్లు తుడుచుకున్నాడు తుండుగుడ్డతో.

రాంబాబు ఈ సంగతులన్నీ రాజేశ్వరికి చెప్పాడు సైకలుంటే ఇస్తే రాంబాబు బావని విడిపించుకుని వస్తానన్నాడు.

''అన్ని డబ్బులు నాదగ్గరెక్కడివి. మూడు రూపాయలు ఉన్నాయి'' రాజేశ్వరికి ఒళ్లు మండింది. శరీరం తగలబడిపోతోంది. కళ్లు ఎర్రబడ్డాయి. పెద్ద జ్వరం వచ్చినట్లుంది. ప్రొద్దునగా రొయ్యపొట్టుచారేసుకు తిన్నాడు. అప్పుడే ఏనంత ఆకలేసింది. ఆ హోటల్‌లో అంత తినాల్సిన ఖర్మ ఏంపట్టింది. బజారు కెళ్లి హోటల్‌లో పిండిరుబ్బాల్సిన గతేమిపట్టింది. ''నావల్లకాదు రాంబాబు, నా దగ్గర అంతకన్నా ఏమి లేవు. నేనేం చేసేది నదినా'' అని దిగాలుపడింది రాజేశ్వరి.

రాజేశ్వరి ఇంట్లోకి వచ్చింది. ఏం తోచటంలేదు రాంబాబు వచ్చి ఈవిషయం చెప్పిందగ్గర్నుంచి మనసు మనసులో లేదు. మనసు ఆదోలా అయిపోయింది. సిగ్గుపడి పోయింది. తలగోడలకేసి కొట్టుకోవాలనుకుంది. ముఖం మరీ నల్లబడిపోయింది. ఎండ్రిన్ తాగాలనిపించింది. విషయాలు పూర్తిగా ఉత్తరం వ్రాసి ఆత్మహత్య చేసుకోవాలనుకుంది. నిప్పుల్లో దూకాలనిపించింది. కృష్ణానదిలో పడి చావాలనుకుంది. నుయ్యో, గొయ్యో చూచుకుందామనుకుంది. కృష్ణానది లేనందున మూసీనదిలో పడదామనుకుంది. తనకంటే, చుట్టుప్రక్కల వాళ్లకి ఎంత గౌరవం, ఈ మొగుడు వచ్చినాడు తన పరువంతా గంగపాలుచేశాడు. ఇరవై రూపాయలా. ఎక్కడనుంచి తేవాలి. అంత జిహ్వచంపుకోలేకపోనటమా. కాఫీ హోటల్ దొరికింది కదా, తేరగా తిందామనా: ఛా! ఎంత అప్రదిష్ట.

ఛా! ఏమీ పాలుపోక, ఏం చేయాలో ఆలోచన రాక, ఇరవై రూపాయలు డబ్బు ఎలా సమకూర్చాలో తెలియక మధనపడిపోతోంది. ఓవైపున రంగారావుని తల్చుకుంటోంటే, ఒళ్లు మండిపోతోంది. మంచంమీద కూర్చుంది. పక్కంతా చిందరవందరగా ఉంది, ఎదుట, కళ్లెదుట, గోడవారిగా స్టీలుగిన్నె ఉంది. తళ–తళ మెరిసిపోతోంది. కావల్సివస్తే, నన్ను అమ్ముకో నీ కష్టాలు తీరతాయంటే నన్ను అమ్ము నీకు మళ్లీ అదృష్టం ఉంటే నేనే నీ ఇంటికి వస్తాను. పాత చీరలు, పాత ప్యాంటులు పాత షర్టులు వేసి నన్ను కొన్నావులే నన్ను అమ్ముకుని అయ్యగారిని విడిపించు అన్నట్లు చూచింది. బుజ్జిముండ, ముద్దుముండ, మనసుపడి నిన్నుకొన్నాను. నిన్ను బజారు తీసికెళ్లి అమ్మటమా. పోతనకవిగారు, శారదాదేవిని వాళ్ళ కట్టినడవేసినా ఆయనవున్న నరక కూపం నేను కళ్లారా చూసినా ఆ నరక కూపంలో, ఆ జైలులో, ఆ కఠిన శిక్షనుంచి, ఆ రుబ్బురోలుముందునుంచి, ఆ హోటల్ ప్రొప్రయిటర్, మేనేజర్, క్యాషియర్ వగైరా యములాళ్ల నుంచి నిన్ను, ఈ స్టీలు గిన్నెను అమ్మి మాత్రం విడిపించను. ఇది త్రికరణ శుద్ధి నన్ను నమ్ము.

రాజేశ్వరిచూపుతన అత్తారిచ్చిన ఇత్తడి బిందె మీద పడింది. ఏమంటూ ఇచ్చారో, ఈ వెధవ బిందె, నీవు ఈ ఇంట్లో ఉంటే అన్నీ కష్టాలుగానే ఉన్నాయి. నీకు దారి ఈ రూపేణా చూపిస్తా నడు బజారుకి.

గబగబా లేచింది. తలదువ్వుకుంది. బొట్టుపెట్టుకుంది, చీరచూచుకుంది. బాగానే ఉంది. తాళం తీసికొంది బిందె తీసికొని బయటికి వచ్చి ఇల్లు తాళం వేసింది.

''అన్నయ్యా ఏంచేద్దాం. ఈ ఇత్తడి బిందె కుదువపెట్టి డబ్బులు తెస్తా నీకిస్తా.నీవు కాస్త సేపు వెళ్ళి పైసలు ఆ ప్రొప్రయిటర్ ముఖాన కొట్టి ఆయన్ను తీసుకొనిరా. దారిలో చివాట్లు పెట్టు– ముఖం వాచేలా చివాట్లు పెట్టు... ముఖం బద్దలుకొట్టు. సిగ్గులేదా అని అడుగు. మరీ ఇంత పాపమా అని అడుగు. చీదరించుకో మళ్ళీ ఈ జన్మకి ఇలాంటి పనులు, వెధవ పనులు చెయ్యవద్దని చెప్పు... ఇదేం పాపమని అడుగు'' రాజేశ్వరి రాంబాబును హోటల్ దగ్గరకువెళ్ళి, రంగారావును తీసికొని రమ్మంది.

''ఇవ్వాళ నా వంట్లో బాగాలేదమ్మా. నువ్వు వెళ్ళిరా అంబర్‌పేట రామాసెంటర్లో కస్తూరి విలాస్ ఉంటుంది. అడుగు అక్కడ ఎవరైనా చూపిస్తారు దారి. పైసలు ఆ ప్రొప్రయిటర్‌కు ఇచ్చి బావను తీసుకొనిరా'' రాంబాబు చెప్పాడు.

రాజేశ్వరి మనసు మళ్ళీ చివుక్కుమంది. అవసరమైనప్పుడు ఎవరూ సాయం రారు. ఈలోకం తీరే అంత. ఆయనెందుక్కు వెళ్తాడూ. లక్ష్మి–రాంబాబు రాజేశ్వరి వంక చేతిలో బిందె వంకచూస్తూ నిలబడ్డారు. రాజేశ్వరి మనసు బాధపడింది. కళ్లవెంట నీళ్లు వచ్చినంతపనైంది. మరలా ధైర్యం వచ్చింది. గర్వపడింది. యముడిచేతిలో చిక్కుకున్న సత్యవంతుడి శవం లాక్కుని ప్రాణ ప్రతిష్టచేసిన సావిత్రి లాగా గర్వపడుతోంది. పోరా బోడి! నీవు రాకపోతే, నా మొగుడు అలాగే, ఆ హోటల్‌లోనే పిండిరుబ్బుతాడనుకున్నావా, మళ్ళీ గంటలో తిరిగి వస్తా చూడు అన్నట్లు చూచింది. రిక్షా అన్నా ఎక్కకుండా బిందె చేతిలో పుచ్చుకుని, సరాసరి మార్వాడీ దుకాణం దగ్గరకెళ్ళింది. అద్దను ఇచ్చింది. కాగితం మీద సంతకంచేసింది. ముప్పైరూపాయలు తీసికొంది. లెక్కచూచుకుంది. కోర్టులో పైనుకట్టి సామాన్య శిక్ష తప్పించుకున్నట్లు అయింది. బస్టాండుకు వెళ్ళింది. ముఖాన చెమటలు పోశాయి. తుడుచుకుంది. టికెట్ తీసికొంది.

తన సంగతి రాంబాబు ఇంటికి వెళ్లి చెప్పాడో లేదో రంగారావుకు పాలుపోవటంలా. ఏమవుతుందో తెలియటంలేదు. చేతులు లాక్కొస్తున్నాయి. కట్టుకున్న లుంగీ



## రచయిత పరిచయం

స్వగ్రామం గుడివాడ. కృష్ణా జిల్లాలో డిప్యూటీ తహశీల్దారుగా పని చేసి రిటైరైనాను. భార్య వెంకటలక్ష్మి, కుమారుడు శిరీష్.

చదువుకునేప్పటి నుంచి మద్రాసు నుంచి వెలువడే, ఆనందవాణి, నవోదయ, కథాంజలి, వినోదిని వగైరా వార మాస పత్రికలలో 34 పైగా రచనలు ప్రచురణ అయ్యాయి. 1953 ఆంధ్ర వార పత్రికలో సుధా–మధూ చివరి రచన.

ప్రస్తుతం భగవత్ చింతన.


ఓ రోజున కాఫీ హోటల్‌లో ఓ కుర్రాడు టిఫిన్ చేసి రెండు బల్లలు మారాడు దాని ఫలితం ఈ ''రాజేశ్వరి–రంగారావు''.

ఆకలి రుచిమాత్రమేకాదు, పరువు కూడా ఎరుగదు. సీరియస్ కథలు వ్రాయలేను.

**దివాకరుని వెంకటేశ్వర్లు**

అన్యులెయ్యేవి నీ కొనరించిన అప్రియంబులగునో అయ్యవి నీ వారులకు సేయబోకుము

**కన్‌ఫ్యూషియస్ క్రీ.పూ.551–478**




" ఈరోజుల్లో ఎవర్ని నమ్మాలో! ఎవర్ని నమ్మకూడదో అర్థంగావడం లేదు"
"నన్ను నమ్ము ఓ వంద అప్పివ్వు తీర్చకపోతే అప్పుడు నమ్మకు" నచ్చచెప్పాడు అప్పారావు

హిమజారమణ, చిలకలూరిపేట

తడిసిపోయింది. ప్లేట్లు కప్పులూ కడుక్కునే కుర్రవాళ్ళు, బుడ్డ వెధవలు తనని చూసి నవ్వుకుంటూ ఉంటున్నారనుకుంటున్నాడు. ఎన్నాళ్ళనించి ఇలా చేస్తున్నాననుకుంటున్నారో ఏమో తనకు మాత్రం ఇది ప్రథమ రోజు. మొదటి తప్పిదం. ఎన్నడూ ఇలా చేసి ఎరగడు. ఓనరు వచ్చాడా అని అడిగాడు కుర్రవాళ్ళని. ఈ పూటకు ఓనరు రాడంట అని వాళ్ళు అన్నారు. నిజమా. లేక తనను ఏడిపించేందుకు అలా అన్నారా. ఏమో. తన తలపై పెద్ద పిడుగుపడినంత పనైంది. తల రెండుగా చీలిపోయినట్లయింది. ఫిట్సు వచ్చినంతపనైంది. ఇహ, ఈ జన్మకి తన భార్యను చూడలేననుకున్నాడు. పిచ్చెక్కింది. జుట్టుపీక్కున్నాడు. గొంతు ఎండిపోతోంది. ఓనరు ఎందువల్లరాడు. ఎవర్ని అడుగుతాడు. ఆ క్లీనర్లు, సర్వర్లు ఇతని కేమన్నా చుట్టాలా, స్నేహితులా పైగా రంగారావును చూసి చిరునవ్వులు నవ్వుకుంటూ పోతున్నారు కుర్రవెధవలు.

ఎంత ఖర్మవచ్చిందిరా భగవాన్. నీవు, నా మీద ఈ విధంగా కక్ష తీర్చుకుంటున్నావా. ఏం పాపంచేశానయ్యా నా కళ్ళు అలా ఎలామూసుకుపోయేలాగ ఎందుకు చేశావు. ఇదంతా నీపనే! నీ లీలే! నన్ను ఇలా అష్టకష్టాలు పెడుతున్నావా.

రాజేశ్వరి వచ్చిందనుకుంటాను. ఈ దొడ్లో కొచ్చి నన్ను చూసి, నా ద్రుమ్ముచూచి, నా అవతారం చూచి, నా ఒరిజినల్ పర్సనాలిటీ చూచి నవ్వుకుంటుంది. నన్ను గుర్తుపట్టలేకపోతోంది. క్రాపు చెరిగిపోయింది. గడ్డం అసలే మాసిపోయింది. ఒంటిమీద ప్యాంటు, షర్టూ ఏవీ అని అడుగుతున్నది. ఓనరు తీసుకొన్నాడని చెప్పనా. లేక పక్కన ఉన్న సర్వర్లు, క్లీనర్ల గుడ్డలతోపాటు వంకీకి తగిలించానని చెప్పనా. ఏం చెప్పను, ఎలా చెప్పను ఇరవై రూపాయల బిల్లు మాట నిజమేనా అని అడుగుతుంది. ఏం చెప్పను. నిజమేనంటాను ఎప్పుడూ నీవు ఇంట్లో టిఫిన్ తినలేదా ఎందుకిలా చేశారు అని అడుగుతుంది రాజేశ్వరి, నీవు చక్కగా వండుతావు. ప్రొద్దుట రొయ్యపొట్టు చారు బావుండలేదా. కడుపార భోంచేశారుగదా టిఫిన్ ఎందుకు తినలేదూ. కాకపోతే, సాంబారు రుచి, వాసన ఈ హోటల్‌లో ఉన్నంతగా నీవు ఎప్పుడూ పెట్టలేదు. చెయ్యలేదు. చెయ్యనూ లేవు. ఆ సాంబారు రుచి అలాంటిది. ఇరవై రూపాయల బిల్లు ప్రొద్దునుంచి ఇక్కడ పిండి రుబ్బుతున్నాను. గంగాళాలు కడిగాను. దాని విలువ ఎంతో పక్క క్లీనరును అడిగాను రుబ్బింగ్‌కు ఎంత కూలీ అని మూడో అయిదో అన్నాడు వాడు. రంగారావు గుండె చెదిరిపోయింది. ఇంటికి రాజేశ్వరికి కబురు వెళ్లకపోతే రాంబాబుగాని చెప్పకపోతే తను ఇక్కడ నాల్గురోజులు ఉండాల్సిందేనా.

గంగాళాలు కడిగాడు బుడ్డ నాయాళ్ళు కూడా తనని ఓ ఆట పట్టించుతున్నారు. మాట్లాడితే నడుం ఎత్తితే ఓనరుగారు వస్తున్నారని దబాయిస్తున్నారు. భయపెడుతున్నారు. ఆ ఆకులు ఎత్తి బయటపారెయ్యమని తనకు పని పురమాయిస్తున్నారు. నిజమెంతో, అబద్ధమెంతో, ప్లేట్లలో ఆకులు ఎందరెందరోతిని, చేతులు కలిగి, మూతులు కడిగిన నీళ్ళు, ఆకులను చూస్తే అసహ్యమేస్తోంది. బకెట్ లోంచి తీసి వీధిలోని కుండీలో వెయ్యాలిట. ఖర్మ!

రాజేశ్వరీ—రాంబాబులు వచ్చారు. రంగారావుని చూసింది రాజేశ్వరి. ఒళ్ళు మండిపోయింది. అసహ్యం వేసింది. తన మొగుడేనా అనుకుంది. కాదనుకున్నా మొగుడు మొగుడే అనుకుంది.

"ఎంత కట్టాలి?" అడిగింది రాజేశ్వరి.

"ఇరవై..." అంతకన్నా ఎక్కువ మాట్లాడలేకపోయాడు. నీరసించిపోయాడు. మాట వినబడటంలేదు. మాట బాగా స్పష్టంగా చెప్పలేకపోతున్నాడు.

"మరి ప్రొద్దుట నుంచి, ఇక్కడ రుబ్బుతున్నావుగా ఏమీ తగ్గించరా?" రాజేశ్వరి అడిగింది.

"నాకు తెలీదు..."

"తిన్నావుగా, ఆ మాత్రం తెలుసుకోలేకపోయావా తెలీదంటే సరిపోతుందా. అంత ఏం తిన్నావు. ఇరవై రూపాయల బిల్లు ఎందుకైంది. ఒక్క సర్వర్ వద్దనే అంత తింటే అనుమానించలేదా. సొమ్ములు లేనివాడిని అంతెందుకు తినాలిట. నా ముఖం చూచిచెప్పు... మాట్లాడవేం... ముఖం చూడు అయ్యది..."

"నాలుగు బల్లల దగ్గర నలుగురు సర్వర్‌లకు టిఫిన్ ఆర్డరిచ్చాను. ఈ మూలనో బల్ల, ఆ చివరన ఓ బల్ల, నాలుగువేపులా నాలుగు బల్లలు. చిక్కెక్కడ వచ్చిందంటే, మొదటి సర్వరు, నాలుగో బల్ల సర్వరూ ఒకడే అయ్యాడు. నేను గుర్తుపట్టలేదు వాడు గుర్తుపట్టేశాడు. మిగతా ముగ్గురు వద్దా ఆరా తీసి, ఇరవై రూపాయల మొత్తె పైసలకి బిల్లు ఇచ్చాడు. నన్ను తీసికొని వెళ్ళి, న్యాయానా ఓనరుదగ్గర నిలబెట్టాడు. వాడు నన్ను నానా తిట్లూ తిట్టాడు. ఒరే అన్నాడు. అరే! అన్నాడు. ఏంబే? అన్నాడు, బద్మాష్‌వెధవా అన్నాడు. కొడకా అన్నాడు, ఏమంటేనేం నేను తలదించేసుకున్నా. అంతమంది జనంలో నన్నెవరు గుర్తుపడతారులే అనుకున్నా. కావలసిందంత, ఎంత కావాలో అంత ముఖం మొత్తేలా తిన్నాను. ఇంక ఈ జన్మకి సాంబారు అక్కరలేదు కర్మతోసుకొచ్చింది. ఈ అంబర్ పేటవచ్చా జైలు శిక్ష అనుభవించాను."

రంగారావు రాజేశ్వరి బొడ్డున ఉన్న సంచి చూశాడు.

"ఇక్కడేంకాదు లప్ప చిల్లరుంది. ఓనరు దగ్గరకెళ్దాం రా" అని రాజేశ్వరి, రంగారావు, రాంబాబు ఓనరు దగ్గరకెళ్ళారు.


"ప్రొద్దుట నుంచీ రుబ్బింగు చేశాడు. ప్లేట్లు కడిగాడు ఓ పది తగ్గించండి" రాజేశ్వరి అంది.

"పదా. ఇంకానయం, ఇరవై రూపాయల కూలీ అడగలేదు. రుబ్బింగు వాళ్ళకు రోజుకు నాలుగు అయిదూ ఇస్తాం. కాఫీ టిఫిన్‌లు ఇచ్చి ఇంకా రెండు రోజులైతే, బాకీ తీరుతుంది. మొత్తం కట్టి వెళ్ళండి లేకపోతే పదిహేను ఇవ్వండి. కాదంటే ఆయన్ని ఇక్కడ ఉంచేయండి" ఓనరు అన్నాడు.

రంగారావు చేతులుపైకి ఎత్తి, క్రిందకు దించి సర్కస్ చేస్తున్నాడు, చేతులు నొప్పి ఎక్కి ప్యాంటూ—షర్టూ తీసుకొన్నాడు, తొడుక్కున్నాడు.

"వెళ్లిరండి గురువుగారూ" అన్నారు సర్వర్లు క్లీనర్లు.

బస్ ఆగింది. టికెట్లు తీసుకుంది రాజేశ్వరి. రాజేశ్వరి రంగారావు వంక కొర, కొరా చూసింది.




అన్యుల కెన్నడూ నీవు అన్యాయము తలపెట్టకుము అన్యాయము నీకెన్నడూ జరగబోదు.

మహమ్మద్ ప్రవక్త
క్రీ.శ.570–632